


మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామ హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య తదితరులు.

...:: దశ, మన్సూరాబాద్ ::...



మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా చండీశ్వర్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మంచాల సీఐ మధు ఎస్సై నాగేశ్వర రావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ చీరాల రమేష్, ఇబ్రహీంపట్నం మార్కెట్ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ , రావుల భాషయ్య, చంద్రయ్య, సురేష్, రాజు గౌడ్ , బుగ్గరాములు, పున్నం రాము, చిందం జంగయ్య, మొర్రి ఐలయ్య, చండీశ్వర్ యూత్ అధ్యక్షులు చెరుకు శేఖర్ , సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

...:: దశ, మంచాల ::...


| ఆదివారం | 7-9-2025 | దశ నిజం.. నిర్భయంగా.. | W W W . D A S H A N E W S . C O M |
|---|---|---|---|


# కామన్ మ్యాన్‌లా సీఎం



**దశ, హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో గణేష్ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగుతోంది. దారులన్నీ గణపయ్య విగ్రహాలతో హుస్సేన్ సాగర్ వైపు పయనమయ్యాయి. భక్తులు ఆటపాటలతో శోభాయాత్రాలో పాల్గొంటున్నారు. గణేష్ నిమజ్జనం వేళ నగరమంతా సందడి వాతావరణం నెలకొంది. అయితే.. ట్యాంక్ బండ్ దగ్గర గణేష్ నిమజ్జనాన్ని సీఎం రేవంత్ రెడ్డి.. స్వయంగా పర్యవేక్షించారు. ఎన్టీఆర్ మార్గ్‌కు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి.. గణేష్ నిమజ్జనాలను పరిశీలించారు. క్రేన్ 4 దగ్గర నిమజ్జనాలను సీఎం పరిశీలించారు. జామర్ వాహనం లేకుండా సీఎం రేవంత్ రెడ్డి అక్కడకు వెళ్లి అందరినీ ఆశ్చర్యపరిచారు. 3 వాహనాలతోనే ట్యాంక్‌బండ్‌కు వెళ్లిన సీఎం రేవంత్.. ప్రజలకు అభివాదం చేస్తూ గణేష్ నిమజ్జనాలను పరిశీలించారు.

# బాలాపూర్ లడ్డూ@ 35 లక్షలు


**దశ, హైదరాబాద్:** బాలాపూర్ గణేష్ లడ్డూను రూ. 35 లక్షలకు లింగాల దశరథ్ గౌడ్ అనే రియల్ ఎస్టేట్ వ్యాపారి దక్కించుకున్నారు. 2024లో రూ. 30.01 లక్షలకు కొలన్ రామిరెడ్డి సొంతం చేసుకున్నారు. ఈ ఏడాది ఐదు లక్షలు ఎక్కువగా వేలం నమోదు అయింది. కర్మాన్ ఘాట్‌కు చెందిన లింగాల దశరథ్ గౌడ్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఈ సారి వేలంతో ఆయనతోపాటు మర్రి రవికిరణ్ రెడ్డి (చంపాపేట్), అర్బన్ గ్రూప్ సామ ప్రణీత్ రెడ్డి (ఎల్బీ నగర్) , కంచర్ల శివారెడ్డి (కర్మాన్‌ఘాట్) , సామ రాంరెడ్డి (దయా, కొత్తగూడెం, కందుకూరు) , పీఎస్‌కే గ్రూప్ (హైదరాబాద్) , జిట్టా పద్మా సురేందర్ రెడ్డి (చంపాపేట్) కూడా వేలంలో పాల్గొన్నారు. అయితే వీరందరూ..35 లక్షలకు రాగానే ఆగిపోయారు. లింగాల దశరథ్ గౌడ్ విజేతగా నిలిచారు. ఇతర చోట్ల లడ్డూలు దక్కించుకున్న వారు తర్వాత ఏడాది.. వినాయక చవితి నాటికి చెల్లిస్తారు. కానీ బాలాపూర్ లడ్డూ దక్కించుకున్నవారు అప్పటికప్పుడు డబ్బులు చెల్లించాలి. దశరథ్ గౌడ్ బాలాపూర్ ఉత్సవ కమిటీ అప్పటికప్పుడు డబ్బులు చెల్లించారు. గణేష్ లడ్డూ వేలం 1994లో మొదలైంది. అప్పటి నుంచి ఇది హైదరాబాద్‌లోని గణేష్ ఉత్సవాల్లో అత్యంత ఆసక్తికరమైన సంప్రదాయంగా మారింది. తొలి వేలంలో లడ్డూ కేవలం రూ. 450కి వేలం వేయగా అది అంతకంతకూ పెరుగుతూ వచ్చింది. ఈ ఏడాది రూ.35 లక్షలకు చేరింది. ఈ లడ్డూ సంపద, శ్రేయస్సు, వ్యాపార విజయాన్ని తెచ్చిపెడుతుందని భక్తులు, వ్యాపారవేత్తలు నమ్ముతారు. ఈ నమ్మకం కారణంగా వేలంలో పోటీ ఏటా పెరుగుతోంది.వేలం ముగిసిన వెంటనే .. బాలాపూర్ గణేష్ విగ్రహాన్ని హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేసేందుకు శోభాయాత్ర ప్రారంభించారు. బాలాపూర్ లడ్డూ వేలం కేవలం ఆర్థిక లావాదేవీ మాత్రమే కాదు, ఇది సామాజిక, రాజకీయ ప్రాముఖ్యతను కూడా కలిగి ఉంది. వేలంలో పాల్గొనే బిడ్డర్లు తమ సామాజిక హోదాను, వ్యాపార శక్తిని చాటుకునే అవకాశంగా దీనిని భావిస్తారు.



# కండిబండ కృష్ణమూర్తికి 71 కేజీల మహాలడ్డు



**దశ గరిడేపల్లి :** మండల కేంద్రంలోని ముత్యాలమ్మ బజారులో ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన వినాయకుని వద్ద నిర్వహించిన లక్కీ డ్రాలో 71 కేజీల మహా లడ్డు కందిబండ కృష్ణమూర్తి రమాదేవి దంపతులకు సొంతమైంది. ముందుగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో లడ్డును అందజేశారు. ఈ సందర్భంగా భక్తులు విశేషంగా హర్షం వ్యక్తం చేశారు. విజేత కందిబండ కృష్ణమూర్తి మాట్లాడుతూ, గణపయ్య కృప వలన ఈ మహా లడ్డు మా సొంతం అయిందని సంతోషం వ్యక్తం చేశారు. ఇది మా కుటుంబానికి గొప్ప ఆశీర్వాదం. మా జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం కలిగించాలని వినాయకుడిని కోరుకున్నారు. ఈ మహోత్సవంలో ఓరుగంటి శ్రీనివాస్, ఓరుగంటి వీరస్వామి, శ్రీరంగం రత్నాకర్, కందిబండ రామయ్య కుటుంబ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుని దర్శించుకున్నారు.



హైదరాబాద్ ట్యాంక్‌బడ్డ వద్ద నిమజ్జనానికి విచ్చేసిన గణనాథులు